# ప్రధానమంత్రి రష్యా యొక్క అత్యున్నత జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు

జూలై 09, 2024

క్రెమ్లిన్ లోని సెయింట్ ఆండ్రూ హాల్‌లో జరిగిన ప్రత్యేక వేడుకలో, రష్యన్ ఫెడరేషన్ అధ్యక్షుడు హిస్ ఎక్సలెన్సీ శ్రీ వ్లాదిమిర్ పుతిన్ భారత్-రష్యా సంబంధాలను పెంపొందించడంలో చేసిన కృషికి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీకి రష్యా యొక్క అత్యున్నత జాతీయ పురస్కారం "ది ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రూ ది అపోస్టల్"ను ప్రదానం చేశారు. ఈ పురస్కారాన్ని 2019లో ప్రకటించారు.

2. ఈ పురస్కారాన్ని స్వీకరిస్తున్న సమయంలో, ప్రధాని దీనిని భారతదేశ ప్రజలకు మరియు భారతదేశం మరియు రష్యా మధ్య ఉన్న సాంప్రదాయ స్నేహ బంధాలకు అంకితం చేశారు. ఈ గుర్తింపు రెండు దేశాల మధ్య ప్రత్యేక మరియు విశేష వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకాశవంతం చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

3. ఈ పురస్కారాన్ని 300 సంవత్సరాల క్రితం స్థాపించారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ అవార్డును అందుకున్న మొదటి భారతీయ నాయకుడు.

**మాస్కో**
**జూలై 09, 2024**